జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 17-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 74 పేజీలు: 8 వెల : రూ.7



# వీరులకు సలాం



*** దేశ సరిహద్దులో అసువులు బాసిన ఇద్దరు జవాన్లు * బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: మంత్రి అచ్చెన్న * సంతబొమ్మాళిలో కొవ్వొత్తులతో నివాళి**


**సంతబొమ్మాళి, జులై 16 (వార్త):** భారతదేశ సరిహద్దులో విధి నిర్వహణలో ఉన్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఇద్దరు ఆర్మీ జవాన్లు వేర్వేరు చోట్ల జరిగిన ఘటనల్లో అసువులు బాశారు. మాతృభూమి కోసం తమ ప్రాణాలను అర్పించారు. ఒకరు సంతబొమ్మాళి మండలానికి చెందిన డొక్కరి రాజేష్ కాగా, మరొకరు నందిగాం మండలానికి చెందిన జగదీశ్వరరావు. వివరాల్లోకి వెళితే.. జమ్మూ కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో సంతబొమ్మాళి మండలం చెట్లతాండ్ర పంచాయతీకి చెందిన జవాన్ డొక్కరి రాజేష్ (25) వీరమరణం పొందారు. డొక్కరి చిట్టయ్య, పార్వతి దంపతులకు రాజేష్, మధు కుమారులు. పెద్ద కుమారుడు రాజేష్ పదో తరగతి వరకు దండుగోపాలపురంలో, విశాఖలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. టెక్కలిలో డిగ్రీ చదువుతుండగా 2018లో ఆర్మీలో ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆయనలో ప్రతిభను గుర్తించిన అధికారులు రాష్ట్రీయ రైఫిల్స్ విభాగంలోకి తీసుకున్నారు. ఇటీవల సెలవుపై స్వగ్రామానికి వచ్చారు. మరో మూడు నెలల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసి..ఆ తర్వాత పెళ్లి చేసుకుంటానని కుటుంబ సభ్యులతో చెప్పి విధుల్లోకి వెళ్లారు. మూడు రోజుల నుంచి దోడా జిల్లాలో ఉగ్రవాదుల గాలింపు చర్యలు జరుగుతున్నాయి. అందులో పాల్గొన్న రాజేష్ మెడకు ఎదురు కాల్పుల్లో బుల్లెట్ తగలడంతో మృతి చెందారు. మొదట చిన్నపాటి గాయాలతో రాజేష్ బయట పడ్డారని కుటుంబ సభ్యులకు సమాచారం వచ్చింది. ఇంతలో మంగళవారం ఉదయం పిడుగులాంటి వార్త ఆ కుటుంబాన్ని కలచి వేసింది. క్షేమంగా ఇంటికి వస్తాడనుకున్న బిడ్డ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలియగానే బంధువులు, స్నేహితులు పెద్ద ఎత్తున రాజేష్ ఇంటికి తరలివచ్చారు. రాజేష్ భౌతిక కాయం బుధవారం విశాఖపట్నం విమానాశ్రయానికి, అక్కడి నుంచి స్వగ్రామానికి చేరుకోనుంది. సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే నందిగాం మండలం వల్లభరాయపాడు గ్రామానికి చెందిన సనపల జగదీశ్వరరావు 22 ఏళ్ల నుంచి సైనంలో సేవలందిస్తున్నారు. ప్రస్తుతం హవల్దారుగా ఉన్నారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ నెల 15న ఉదయం డోగ్రా వద్ద విధి నిర్వహణలో ఉండగా ప్రాణాలు కోల్పోయారు. ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: మంత్రి అచ్చెన్న

దేశం కోసం ప్రాణాలర్పించిన ఆర్మీ జవాన్లు డొక్కరి రాజేష్, సనపల జగదీశ్వరరావు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ఇద్దరు సిక్కోలు జవాన్లు మృతి చెందడం బాధాకరమన్నారు. వారి సేవలకు దేశ ప్రజలంతా రుణపడి ఉంటారని చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులతో మంగళవారం ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు.

## సంతబొమ్మాళిలో నివాళి

తీవ్రవాద దాడులలో ప్రాణాలు కోల్పోయిన శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలానికి చెందిన డొక్కరి రాజేష్, నందిగాం మండలానికి చెందిన సనపల జగదీష్‌లకు సంతబొమ్మాళి పంచాయతీ యువత ఆధ్వర్యంలో మంగళవారం నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వారి చిత్రపటాల ముందు కొవ్వొత్తులు వెలిగించారు.




# సిక్కోలు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి



*** పని తీరు మార్చుకోండి * సచివాలయ స్థాయిలోనే సమస్యలు పరిష్కరించాలి * ఎమ్మెల్యే గొండు శంకర్ * నగరపాలక సంస్థ, సచివాలయ సిబ్బందితో సమావేశం**

**శ్రీకాకుళం టౌన్, జులై 16 (వార్త):** శ్రీకాకుళం నగర అభివృద్ధిలో నగరపాలక సంస్థ, వార్డు సచివాలయ సిబ్బంది భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. కార్పొరేషన్ అధికారులు, సచివాలయ సిబ్బంది పనితీరు మార్చుకోవాలని సూచించారు. స్థానిక బాపూజీ కళామందిరంలో నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయాల ఇంచార్జిలు, టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే శంకర్, కమిషనర్ చల్లా ఓబులేషుతో కలిసి మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, శ్రీకాకుళం నగరం కార్పొరేషన్‌గా రూపాంతరం చెందినప్పటికి ఆ స్థాయి అభివృద్ధి జరగలేదన్నారు. నగర పంచాయతీని తలపించే విధంగా నగరం ఉందన్నారు. తాము కక్ష సాధింపు చర్యలకు పోమని, అధికారులు, సచివాలయ సిబ్బంది అపోహలు వీడనాడి విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. టీడీపీ నాయకులు, వార్డ్ ఇంచార్జిలకు తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు. సచివాలయ పరిధిలోని సమస్యలు అక్కడే పరిష్కారం అయ్యే విధంగా అడ్మిన్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో కార్పొరేషన్‌కు సంబంధించి అన్ని విభాగాల అధికారులు, సచివాలయాల ఇంచార్జిలు, టీడీపీ నాయకులు, వార్డ్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**పోలాకి/జలుమూరు, జులై 16 (వార్త):** నేచర్ సేవ్ సొసైటీ ఆధ్వర్యంలో పోలాకి మండలం రేవు అంపలాం, రాజారాంపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు లుకలాపు రంజిత్ కుమార్, తంగి కృష్ణ, కోరుకొండ శాంతారావు, గ్రామస్థులు దవులపిల్లి రామారావు, పోలి, వరప్రసాదరావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి అనుమతితో.. గోడ కూల్చారు



*** పాఠశాలలోకి ఎంఈఓను అనుమతించం * జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం * ఎంఈఓ తీరుకు నిరసనగా గ్రామస్తులు ఆందోళన**

**హిరమండలం, జులై 16 (వార్త):** మండల విద్యాశాఖ అధికారి-1 సిహెచ్ మణికుమార్ తీరుకు నిరసనగా తాయిమాంబాపురం నిర్వాసిత కాలనీ (గార్లపాడు) గ్రామస్తులు మంగళవారం ఆందోళన చేపట్టారు. నిర్వాసిత కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉంది. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో విద్యాశాఖ కార్యాలయం ఉన్నప్పటికీ చోటు చాలడం లేదనే నెపంతో తాయిమాంబాపురం పాఠశాలలో విద్యాశాఖ కార్యాలయాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా గత కొంత కాలంగా ఎంఈఓలు ఏర్పాటు చేశారు. ఇందులో విద్యాశాఖ కార్యాలయంతో పాటు పాఠ్యపుస్తకాలను నిల్వ చేశారు. శాశ్వతంగా విద్యాశాఖ కార్యాలయం ఇక్కడే ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచనతో పైన ఉన్న రెండు తరగతి గదుల గోడను మిషన్లతో తొలగించేందుకు విద్యాశాఖ అధికారి మణికుమార్ ప్రయత్నం చేశారని నిర్వాసిత గ్రామస్తులు ఆరోపించారు. ఇది గమనించిన గ్రామస్తులు అడ్డుకున్నారు. వెంటనే పాఠశాలను ఖాళీ చేసి వెళ్లిపోవాలని విద్యాశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవనాల మరమ్మత్తులకు నిధులు లేక ఇబ్బందులు పడుతుంటే చక్కగా ఉన్న తరగతి గది గోడను కూల్చడమేమిటని గ్రామస్తులు ప్రశ్నించారు. విద్యాశాఖ అధికారులను పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యాలయంలోకి రానివ్వమని స్పష్టం చేశారు. అలాగే మా పాఠశాల మాకు కావాలి, ఎంఈఓ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎంఈఓ సొంత నిర్ణయాలతో పాఠశాలను కూల్చివేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఎంఈఓ ఉద్దేశం ప్రకారం మా పాఠశాల పూర్తిగా లేకుండా చేయడానికి ఆలోచన చేస్తున్నారని విమర్శించారు. ఎంఈఓ ప్రభుత్వ వ్యతిరేక చర్యలు చేపట్టి గ్రామస్తులు మనోభావాలు దెబ్బతినే విధంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని మాజీ సర్పంచ్ ఎన్.అరుణ, పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు గవర గోవిందరావు, జాయ భూపతిరావు, గవర సంపత్ కుమార్, అగతమూడీ జీవరత్నం, సురవరపు సింహాచలం, గవర సుదర్శనరావు, సురవరపు ధర్మారావు, గవర రమణయ్య, గూనాపు అనంతరావు, పాండ్రంకి శేఖర్, నార సాయి కృష్ణ, బూరి శేషగిరిరావు తెలిపారు. అలాగే సరుబుజ్జిలి పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.

### ఎంఈవో ఏమన్నారంటే..

దీనిపై ఎంఈఓ సిహెచ్ మణికుమార్‌కు వివరణ కోరగా ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేవని రెండు గదులను సమావేశ మందిరంగా తీర్చిదిద్దేందుకే గోడ తొలగించేందుకు సిద్ధమయ్యానని చెప్పారు. గ్రామస్తులు వ్యతిరేకించడంతో గోడని తిరిగి కట్టిస్తానని ఆయన తెలిపారు.



# ఇసుక చౌర్యానికి పాల్పడితే చర్యలు

**ఎమ్మెల్యే గొండు శంకర్**

**గార, జులై 16 (వార్త):** సతివాడలో ట్రాన్సవరల్డ్ గార్నెట్ పరిశ్రమను మైనింగ్, విజిలెన్స్ అధికారులతో కలసి ఎమ్మెల్యే గొండు శంకర్ మంగళవారం సందర్శించారు. ఏడు సంవత్సరాలుగా మూత పడిన పరిశ్రమలో నిల్వ వున్న ముడి సరుకు ఇల్మెనైట్, రుటైల్ ఇసుక చోరీకి గురవుతున్న నేపథ్యంలో ఆయా నిల్వలను పరిశీలించారు. అలాగే సముద్ర తీరం నుంచి కూడ పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తున్నట్టు సమాచారం మేరకు ఆయా ప్రాంతాలను పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వం హయాంలో సహజ వనరులు భారీగా దోచుకున్నారని ఆరోపించారు. ఏడేళ్లుగా మూతపడిన గార్నెట్ పరిశ్రమలో కూడా ఇసుక, ముడి సరుకులు కూడా దొంగతనానికి గురయ్యాయని, ఇకపై ఇటువంటి చర్యలకు అవకాశం ఉండదన్నారు. పరిశ్రమలో ఇసుక, ముడి సరుకు చోరికి గురైన విషయాన్ని కలెక్టర్ దృష్టిలో పెట్టి చర్యలకు ఆదేశిస్తామన్నారు. ఇసుకాసురులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తామని చెప్పారు. ఈ పరిశీలనలో మైనింగ్ శాఖ డీడీ, విజిలెన్స్ ఆర్ఐ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# కామరాజు కుటుంబానికి యువతరం సాయం

**వజ్రపుకొత్తూరు, జులై16 (వార్త):** ఉద్దానం కుర్మ నాధపురం గ్రామానికి చెందిన నిరుపేద వలస కూలీ అర్లి కామరాజు అకాల మరణం చెందారు. తండ్రి పక్ష వాతం తో మంచానికే పరిమితం అయ్యాడు. కామరాజుకు భార్యా ప్రేమ కుమారి, నాలుగేళ్ల వయస్సు గల పాప, ఏడాది వయస్సు గల బాబు ఉన్నారు. కామరాజు మరణంతో ఆకుటుంబం దిక్కు లేని వారయ్యారు. సోషల్ మీడియా ద్వారా విషయాన్ని తెలుసుకున్న పూండికి చెందిన యువతరం సేవా సమితి స్పందించి దాతలు నుంచి విరాళాలు సేకరించి 15000 ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో యువతరం సేవా సమితి అధ్యక్షుడు చింత మురళి, గౌరకల సునీల్, అన్నెపు లక్ష్మణరావు బత్తిని విగ్నేశ్, బత్తిని లక్ష్మణరావు, అర్జి తులసీ రావు, పుచ్చ వెంకటేష్, రమేష్, శ్యామ్, గ్రామ యువత పాల్గొన్నారు.





## నారాయణపురం కాలువలో పూడికతీత

**బూర్జ, జులై 16 (వార్త):** ఎట్టకేలకు సాగునీటి కాలువకు మోక్షం కలిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఎమ్మెల్యే రవికుమార్ సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించారని, సర్పంచ్ ప్రతినిధి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు హనుమంతు గోవిందరావు (గోపి మాష్టారు) అన్నారు. మంగళవారం నారాయణపురం ఎడమ కాలువలో పూడికతీత పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నారాయణపురం ఎడమ కాలువ ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు సరి కదా కనీసం పిచ్చి మొక్కలను పూడికలను కూడా తొలగించలేదన్నారు. దీంతో రైతులు పంట పొలాలకు సక్రమంగా నీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ వద్ద ప్రస్తావించగా వెంటనే ఎమ్మెల్యే స్పందించారాన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులను కేటాయించి ఈ ఖరీఫ్ సీజన్‌లో పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారన్నారు. తక్షణమే నారాయణపురం ఎడమ కాలువ పూడిక తీత పనులు చురుగ్గా నిర్వహించి ఈ ఖరీఫ్ సీజన్లో శివారు భూములకు కూడా సాగునీరు అందిస్తా మన్నారు. ఈ పనులు చేపట్టడంతో ఈ ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు టిడిపి కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## వార్డుల్లో పౌష్టికాహారం పంపిణీ



**ఇచ్ఛాపురం, జులై 16(వార్త):** మున్సిపాలిటీ పరిధిలోని 7, 8 వార్డులో అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈ రెండు వార్డుల ఇన్‌చార్జ్ రంగాల శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ దక్కత పుట్టినరోజు వేడుకలు



**ఇచ్ఛాపురం, జులై16(వార్త):** మాజీ ఎంపీపీ దక్కత డిల్లీరావు పుట్టిన రోజు వేడుకలను మంగళవారం బస్టాండ్‌లో ఘనంగా నిర్వహించారు. అభిమానులు పాల్గొని కేక్ కట్ చేశారు. పలువురు డిల్లీరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, పద్మనాభం, సాలిన డిల్లీ, కామేశ్వరరావు, గోపి, సూర్యనారాయణ, కాళ్ల జయదేవ్, డిల్లీ, బాబ్జీ, నరేంద్ర, దిలీప్, మాధవ రావు, క్రిష్ణ, తులసయ్య, పరశురామ్, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిల్లాంలో పారిశుధ్య పనులు

**నరసన్నపేట/జలుమూరు, జులై16 (వార్త):** కిల్లాం పంచా యతీలో ముమ్మరంగా పారిశుధ్య పను లు చేపడుతున్నామని సర్పంచ్ ప్రతి నిధి బోడి రామన్న తెలిపారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డ్రై డే, ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా పంచాయతీ లో దోమల నివారణకు తగు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గ్రామాభివృద్ధికి సహకరించాలని మంత్రికి వినతి

**సంతబొమ్మాళి, జులై 16 (వార్త):** వెంకటాపురం గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ జనసైనికుడు గున్న మహేష్‌తో పాటు టీడీపీ నాయకులు మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తెలుగుదేశం నాయకులు కర్రి దుర్యోధనరావు, బొడ్డ గోవిందరావు ఉన్నారు.





## 13వ వార్డులో మౌలిక వసతులు కల్పించాలి

**ఆమదాలవలస, జులై 16 (వార్త):** ఆమదాలవలస పట్టణంలోని 13వ వార్డు కిల్లివారి వీధి ఎదురుగా వీధిలో మౌలిక వసతులు కల్పించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. పట్టణ నడి బొడ్డున ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో ఇప్పటికీ రహదారి, మురుగు కాలువల నిర్మాణం జరగలేదు. అదే విధంగా తాగు నీటి పైప్ లైన్లు లేవు. దీంతో చిన్న వర్షం పడినా రహదారి బురదమయంగా మారుతుంది. తాగునీటికి అవస్థలు తప్పడం లేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా పురపాలక అధికారులు స్పందించి రహదారి, మురుగు కాలువ, తాగునీటి కుళాయిల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలి




**నరసన్నపేట/జలుమూరు, జులై 16(వార్త):** వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహాల అధికారులతో నరసన్నపేటలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సమీక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వసతి గృహాల ప్రస్తుత పరిస్థితి మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, వసతి గృహాల్లో భోజనం, అల్పాహారం, మెనూ, స్టడీ అవర్స్ నిర్వహణ, ఆరోగ్య పరిస్థితి అంశాలపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు నుంచి ఎటువంటి విమర్శలు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఏబీసీడబ్ల్యూవో చాముండేశ్వరి మాట్లాడుతూ బీసీ హాస్టల్లో 320 సీట్లు, ఎస్సీ హాస్టల్లో 109 సీట్లు భర్తీ చేశామని తెలిపారు.

## ఎర్ర చెరువు ఆక్రమణల పరిశీలన



**పాతపట్నం/కొత్తూరు, జులై16 (వార్త):** పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలో గల అచ్యుతాపురం నరసింగ్ నగర్‌కు ఆనుకుని ఉన్న ఎర్ర చెరువు అక్రమణలకు గురైందని టీడీపీ నాయకులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మంగళవారం ఎర్ర చెరువు పరిసర ప్రాంతాలను పార్టీ శ్రేణులు, రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. రెండు రోజుల్లో సర్వే చేసి ఏ మేరకు ఆక్రమణ జరిగిందన్న దానిపై వివరాలు ఇవ్వాలని తహశీల్దార్ ప్రసాద్, సర్వేయర్ రామ గణపతి, వీఆర్వో పార్థసారథికి సూచించారు. ప్రభుత్వ భూములు, చెరువులు ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు. కొందరు చెరువును ఆక్రమించి భవనాలు ఎలా నిర్మించారని, అనుమతులు ఎవరు ఇచ్చారని రెవెన్యూ అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు. సర్వే అనంతరం నిబంధనలకు విరుద్ధంగా అక్రమణలు చేసినట్లు నిరూపణ జరిగితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి శాసనసభ్యులు మామిడి గోవిందరావు అధికారులను ఆదేశించారు. ఆయనవెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కిడ్నీ వ్యాధితో అనిల్ మృతి



**సోంపేట, జులై 16 (వార్త):** కొర్లం గ్రామానికి చెందిన పందిరి అనిల్ కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. కొద్ది రోజుల కింద హరిపురంలో వైద్యపరీక్షలు నిర్వహించగా కిడ్నీ వ్యాధి ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. 2019 నుంచి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నట్టు కుటుంబీకులు తెలిపారు. ఇటీవల ఈ వ్యాధి తీవ్రతరం కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# పాల పోలమ్మ.. కాపాడవమ్మా

- ముగిసిన నౌపడ గ్రామ దేవత సంబరాలు
- మొక్కుబడులు చెల్లించిన భక్తులు
- అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



**సంతబొమ్మాళి, జులై 16 (వార్త):** మండలంలో నౌపడ గ్రామంలో ఆదివారం నుంచి జరుగుతున్న పాల పోలమ్మ తల్లి గ్రామ దేవత సంబరాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. ఆలయానికి వేకువజాము నుండే భక్తులు బారులుతీరారు. మహిళలు గుంపుగా ముర్రాటలు, ప్రసాదాలతో





ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. మంగళవారం సంబరాలకు ఆఖరి రోజు కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. గ్రామంలో యువకులంతా కలిసి సంబరాలు కొరకు ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సేకరించిన విరాళాలు తో పాటు లేబర్ యూనియన్ ప్రోత్సాహంతో, గ్రామ పెద్దల సహకారంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులుగా బుర్రకథ, పగటి వేషాలు, తోలుబొమ్మలాట, మెగా డాన్సులు, డీజే డాన్సులతో మూడు రోజులు గ్రామంలో భక్తులంతా ఆనందోత్సవాలతో సంబరాలు చేసుకున్నారు. మంగళవారం తెల్లవారు జామునుండే పసుపు కుంకుమ, మొక్కుబడులు చెల్లించడం మురాటలతో ఊరేగింపు, తీర్థ ప్రసాదం స్వీకరించారు. భారీగా బాణాసంచా కాల్చారు. డ్రాలో గెలుపొందిన వారికి పోలమ్మ గుడి సన్నిధిలో బహుమతులు అందించారు. ప్రతి సంవత్సరం వ్యవసాయ పనులు మొదలైన తరువాత ఈ సంబరం నిర్వహించి వ్యవసాయం లాభసాటిగా ఉండాలని అమ్మవారికి రైతులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సంబరాల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొని భక్తులకు ఉదయం నుండే పులిహార, ప్రసాదం అందజేసారు. సకాలంలో వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండేందుకు పోలమ్మ దీవించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. సాయంత్రం యువకులు డీజే తో డాన్స్ లు వేసి హోరెత్తించారు. ఎగ్జిబిషన్ చిన్నారులకు కను విందు చేసింది.

## శ్రీముఖలింగంలో గ్రామదేవతకు పూజలు

**జలుమూరు, జులై 16 (వార్త):** శ్రీముఖలింగం గ్రామంలో మంగళవారం గ్రామ దేవత చెవిటమ్మ తల్లికి గ్రామస్థులు పూజలు చేశారు. అమ్మవారి ఘటాలు, ముర్రాటలతో గ్రామస్థులు ఆలయానికి వెళ్లి మొక్కులు చెల్లించి చల్లదనోత్సవం



చేశారు. కార్యక్రమంలో కర్ణ, కేశవ, చక్రపాణి, గణేష్, శేఖర్, వేణు, బాలరాజు, శ్రీను, కొండయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**శ్రీకాకుళం టౌన్, జులై 16 (వార్త):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరోగ్యం మహాభాగ్యం పై అవగాహన సదస్సు, పచ్చదనం పరిశుభ్రతపై యువ పర్యాటక క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ అరవింద్ విద్యార్థులకు ఆరోగ్యం, రోజువారీ డైట్, తదితన అంశాలపై వివరించారు. జిల్లా టూరిజం అధికారి నారాయణ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యవేక్షించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మొదలవలస కృష్ణ వేణి మాట్లాడుతూ ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసంపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సెట్ శ్రీ మేనేజర్ ఎల్ ఎల్ నాయుడు, సహాయ పర్యాటక అధికారి డి రమేష్, సీనియర్ అద్యాపకులు అన్నపూర్ణ రావు, యువ క్లబ్ కార్యకర్తలు కిల్లా అప్పారావు లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాంగ్ పార్కింగ్ చేస్తే చర్యలు



**శ్రీకాకుళం టౌన్, జులై 16 (వార్త):** నగరంలో వాహనచోదకులు రాంగ్ పార్కింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ జంక్షన్ నుండి కాలేజీ రోడ్డును ఆక్రమించి కొందరు వ్యాపారాలు చేస్తున్నారని, దీనివల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. ఫుట్ పాత్ వ్యాపారం చేసిన వాళ్ళు ఫుట్ పాత్‌పైనే ఉండాలన్నారు. వాహనదారులు, ఫుట్ పాత్ వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేకుంటే కేసులు పెడతామని ఎస్ఐ హెచ్చరించారు.

## కందిపప్పు విక్రయాల తనిఖీ

**మందస, జులై 16 (వార్త):** మందసలోని కిరాణా షాపుల్లో కందిపప్పు విక్రయాలను తహశీల్దార్ తిరుమలరావు, ఎన్‌ఫోర్సుమెంట్ అధికారి రవికుమార్ మంగళవారం తనిఖీ చేశారు. క్వాలిటీ కందిపప్పు రూ.160ల కంటే తక్కువ ధరకే విక్రయించాలన్నారు. కిరాణా షాపుల్లో ధరల పట్టికను ఏర్పాటు చేయాలని వ్యాపారులను ఆదేశించారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## పేదలందరికీ పక్కా గృహాలు

రణస్థలం, జులై 16 (వార్త): పేదలకు పక్కాగృహాల నిర్మాణానికి ప్రాధాన్యతగా ఇవ్వనున్నట్లు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తెలిపారు. మంగళవారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే కార్యాలయంలో హౌసింగ్ అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల కోసం శనివారం నాటికి పూర్తి స్థాయి సమాచారం తనకు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో పక్కా గృహం లేని పేదవాడు ఉండకూడదనేదే తన లక్ష్యమని చెప్పారు. సమావేశంలో హౌసింగ్ డీఈ కె.అప్పారావు, ఏఈ మోహన్‌రావు, యువరాజ్, రమేష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# భూకబ్జాలపై నివేదిక ఇవ్వండి

* ఎమ్మెల్యే రవికుమార్
* గాజులకొల్లివలస ఆర్ఆర్ కాలనీలో ప్రజాదర్బార్



**ఆమదాలవలస, జులై 16 (వార్త):** వంశధార జలాశయం నిర్వాసితులకు గాజులకొల్లివలస సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ కాలనీలో భూకబ్జాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఆర్అండ్ఆర్ కాలనీలో పర్యటించారు. తొలుత ఇటీవల మృతిచెందిన టీడీపీ నాయకుడు గొర్లె రామశంకరరావు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కాలనీలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వంశధార నిర్వాసితులు తమ సమస్యలను విన్నవించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో మాట్లాడి ఆర్అండ్ఆర్ కాలనీకి మౌలిక వసతులు కల్పనతోపాటు, ప్రభుత్వ సహాయం అందిస్తామన్నారు. ఇక్కడ బ్లాకు రెండులో వైసీపీకి చెందిన ఓవ్యక్తికి ఇంటి స్థలం పట్టా మంజూరు చేసినట్లు, మరికొన్ని అన ధికార డిపట్టాలు వైసీపీ ఐదేళ్ల పాలనలో పలువురు నాయకులకు మంజూరుచేసినట్టు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ తక్షణమే ఆర్అండ్ఆర్ కాలనీ సర్వే నిర్వహించి సమగ్ర నివేదిక అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో వాసుదేవరావు, సర్పంచ్ దమయంతి, ఎంపీటీసీ ప్రభావతి, టీడీపీ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, గొండు రమణమూర్తి, రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రామిగెడ్డలో పూడికలు తొలగింపు



**శ్రీకాకుళం టౌన్, జులై 16 (వార్త):** శ్రీకాకుళం గ్రామీణ మండలం శివారు సాగుభూములకు నీరందించాల్సిన రామిగెడ్డ పాలకుల నిర్లక్ష్యానికి గురైంది. గుర్రపుడెక్క, పూడికలు తీసే నాధుడు లేక సకాలంలో నీరందక రైతాంగం నష్టాలు చవిచూసింది. గత అయిదేళ్లలో తమగోడును ప్రజాప్రతినిధులు, అధికారులకు వెళ్ళగక్కినా పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజాధరణతో ఎమ్మెల్యే గా గెలిచిన గొండు శంకర్ రైతుబిడ్డగా, రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా సాగునీటి యంత్రాంగంపై దృష్టి సారించి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే అయన విజ్ఞప్తి మేరకు వ్యవసాయ శాఖమంత్రి అచ్చెనాయుడు నిధులు కూడా మంజూరు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలో శ్రీకాకుళం మీదుగా ఖాజీపేట, కల్లేపల్లి మొదలు గ్రామీణ మండలంలోని శివారు భూములకు నీరందించే రామిగెడ్డ పూడికతీత మంగళవారం ప్రారంభం అయ్యాయి. విశాఖ ఏ కాలనీ వద్ద రామిగెడ్డ పూడికతీత పనులకు ఎమ్మెల్యే గొండు శంకర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పనులు శరవేగంగా పూర్తి చేసి శివారు భూములకు సకాలంలో నీరందించాలని అధికారులకు అయన ఆదేశించారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పారు. రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే సబ్సిడీపై ఎరువులు, విత్తనాల పంపిణీ ప్రారంభించామని, రైతులు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని ఎమ్మెల్యే శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఎస్పీని కలిసిన జర్నలిస్టు సంఘ నేతలు

**శ్రీకాకుళం టౌన్, జులై16 (వార్త):** జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.వి.మహేశ్వరరెడ్డి జర్నలిస్టు సంఘాల నేతలు ఎస్పి కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పికు జర్నలిస్టు సంఘ డైరీని అందజేశారు. ఎస్పిను కలిసిన వారిలో ఏపిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. జోగినాయుడు, జాప్ జిల్లా అధ్యక్షుడు జి.షన్ముఖరావు, నారా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డోల శంకరరావు, ఆశ్రా అధ్యక్షుడు గంజి ఎజ్రా, జర్నలిస్టు సంఘ నేతలు ఎం.ఏ.వి. సత్యనారాయణ, గొండ్యాల ప్రశాంత్, సంతోష్, రాము, శ్రీను, లవరాజ్ తదితరులు ఉన్నారు.






## మహిళ ఆత్మహత్య

**పలాస, జులై 16 (వార్త):** అమలకుడియాకు చెందిన సిద్ధభక్తులకుమారి మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తోంది. కొద్ది రోజులుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. ఈబాధను తట్టుకోలేక పురుగుల మందుతాగి అపస్మారకస్థితికి చేరుకుంది. భర్త సోమేశ్వరరావు కుమారిని పలాస ప్రభుత్వాసుపత్రికి హుటాహుటిన తరలించాడు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో ఆమె మృతిచెందింది. సోమేశ్వరరావు ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ ఎస్ఐ పారినాయుడు తెలిపారు.

## యువకుడి మృతి

**మెళియాపుట్టి, జులై 16 (వార్త):** సుందరాడకు చెందిన మధు బరోడా (25) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. మధు బరోడా హైదరాబాద్‌లో ఓప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. అక్కడే ఒక యువతిని ప్రేమించాడు. ఆమెను పెళ్లి చేసుకుంటానని తల్లిదండ్రులకు తెలిపాడు. ఇప్పుడు వివాహం చేయలేమని, తర్వాత మాట్లాడదామని తల్లిదండ్రులు చెప్పారు. దీంతో మనస్థాపానికి గురై గ్రామ సమీపంలోని తోటలో ఇటీవల పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. అతడిని ఆసుపత్రిలో కుటుంబీకులు జాయిన్ చేశారు. చికిత్స పొందుతూ మృతి చెందాడని, దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## పోలీసుల అదుపులో సోలార్ ప్యానెల్ దొంగలు

**బూర్జ, జులై 16 (వార్త):** మండలంలోని వివిధ గ్రామాల్లో గల పంట పొలాల్లో రైతులకు సంబంధించిన సోలార్ ప్యానెల్‌ను దొంగలించిన ఎనిమిది మంది యువకులను మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ జీవీ ప్రసాద్ తెలిపారు. వారి నుంచి 13 సోలార్‌ప్యానెళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## ఆలయంలో చోరీ

**పాతపట్నం, జులై 16 (వార్త):** కాగువాడ గ్రామంలోని లలితా త్రిపుర సుందరీ దేవి ఆలయంలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాగువాడ శ్రీనగర్‌లోని లలితాత్రిపుర సుందరీదేవి ఆలయంలో సోమవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఆలయ వెనుకభాగం నుంచి దొంగలు ఆలయంలో ప్రవేశించారు. సీసీ కెమెరాల కనెక్షన్‌లను తొలగించి రెండుహుండీల్లోని ఆదాయంతో పాటు అమ్మవారికి అలంకరించిన వెండి, బంగారు ఆభరణాలను దొంగిలించారు. ఆలయ అర్చకుడు సుసరాపు రాజేశ్వరరావు ఈ చోరీ విషయమై మంగళవారం పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ మహమ్మద్‌యాశిన్‌తో పాటు క్లూస్ టీం ఈ చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు.

## విద్యుత్ చౌర్యంపై విజిలెన్స్ దాడులు

**శ్రీకాకుళం క్రైం, జులై 16 (వార్త):** మందస మండలం బహాడపల్లి గ్రామంలో అక్రమంగా విద్యుత్‌ను వాడుతున్న పలు ఇళ్లపై ఆ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఏడీఈ చంద్రమౌళి, డీఈఈతోపాటు ఏఈ ఎల్.యోగి ఈ దాడుల్లో పాల్గొని ఎంపీపీ డొక్కరి దానయ్య, మాజీ మంత్రి పీఏ జోగ కృష్ణారావుకు చెందిన ఇళ్లను పరిశీలించారు. ఎంపీపీ డొక్కరి దానయ్య ఇంటికి రెండు కనెక్షన్లు ఉండగా ఒకదానికి అక్రమంగా విద్యుత్‌ను వాడుతున్నట్లు గుర్తించా మన్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఏడీఈ తెలిపారు. ఈ చౌర్యం ఎన్నాళ్ల నుంచి చేస్తున్నదీ గుర్తించి అపరాధ రుసుం వసూలు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ చౌర్యం నేరమని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనిపై పూర్తి నివేదికను తయారుచేసి నోటీసులిచ్చి అపరాధ రుసుం వసూలు చేయనున్నట్లు ఏఈ యోగి తెలిపారు.

## అన్నా క్యాంటీన్ ..
# అన్నార్తులకు అభయం

**శ్రీకాకుళం టౌన్, జులై 16 (వార్త):** నగరంలో గొండు శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ అన్నార్తులకు వరంలా మారింది. నిత్యం వందలాది మంది ఆకలి తీరుస్తూ అన్నపూర్ణలా మారింది. నగరంలోని ఏడురోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో గత 453 రోజులుగా గొండు శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ నిరంతరాయంగా కొనసాగుతోంది. నగరంలోని పేదలు, అనాధలు, అన్నార్తులు, యాచకులకు సమయానికి కడుపునిండా ఆహారాన్ని అందిస్తోంది. గొండు శంకర్ లక్ష్యానికి అనుగుణంగా సిబ్బంది సైతం కృషి చేస్తూ అడిగిన వారికి లేదనకుండా ఆహారాన్ని అందిస్తూ ఆకలి బాధ లేకుండా చూస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఖర్చుకు వెనుకాడకుండా గొండు శంకర్ అన్నా క్యాంటీన్ నిర్వహణకు ముందుకు రాగా సిబ్బంది సైతం అందుకు అనుగుణంగానే పని చేస్తూ అన్నా కాంటీన్ను అన్నపూర్ణగా మలిచారు.




Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413